TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక


MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను, తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 236 | శుక్రవారం 02-05-2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5




## ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్

- వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ
- హాజరైన చిత్రరంగ ప్రముఖులు

**ముంబయి,మే1:**
భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.నాలుగు రోజులపాటు- ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంట్టంన్మెంట్ సమ్మిట్ -వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది.

మిగతాది 2లో

## రీల్స్ పిచ్చి..

### మరో యువకుడి దుర్మరణం



2లో..

**కరీంనగర్ జిల్లా:**
సోషల్ మీడియా సరదా మరో యువకుడి ప్రాణం తీసింది. ఇటీవల హైదరాబాద్ లో రీల్స్ చేస్తూ ఒక యువకుడు దుర్మరణం చెందిన ఘటన మరువకముందే ఇప్పుడు మరో యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. కరీంనగర్ జిల్లా అశోక్ నగర్ కు చెందిన మహ్మద్ అర్బాజ్ రీల్స్ చేసే క్రమంలో ఓ లోతైన లోయలో పడి దుర్మరణం చెందాడు. రీల్స్ చేస్తున్న క్రమంలో మానేరు నదీ తీరంలో ప్రమాదవశాత్త జారిపడి 20 ఏళ్ల అర్బాజ్ మృత్యువాత పడ్డాడు.

# సమ్మె ఆలోచన విరమించుకోండి



- ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది
- సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే
- గత అప్పులకు వడ్డీల కోసం అప్పులు చేస్తున్నాం
- మేడే ఉత్సవాల్లో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మే1 :**
ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు.

మిగతాద్ది 2 లో


## తెలంగాణ, ఆంధ్రా సరిహద్దులో ఉద్రిక్తత!

**గుంటూరు,**
తెలంగాణ ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో గురువారం రాత్రి ఉద్రిక్తత నెలకొంది. తెలంగాణ బోర్డర్‌లో ఆంధ్రప్రదేశ్ నుంచి ధాన్యంతో వస్తున్న లారీలను తెలంగాణ అధికారులు ఆపేశారు. దీంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. తెలంగాణ అధికారుల చర్యతో.. పల్నాడు జిల్లా తంగెడ వద్ద కృష్ణానది వారధిపై భారీ స్థాయిలో ధాన్యం లారీలు ఆగిపోయాయి.




2లో..

## హైదరాబాద్‌లో జోరుగా ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్.. భారీగా నగదు సీజ్



**హైదరాబాద్**
ఐపీఎల్ మ్యాచులను క్రికెట్ అభిమానులు ఎంజాయ్ చేస్తుంటే..కొందరు అక్రమార్కులు మాత్రం క్యాష్ చేసుకుంటున్నారు. బెట్టింగ్‌లు నిర్వహిస్తూ డబ్బులను సంపాదించుకుంటున్నారు. లేటెస్ట్ గా హైదరాబాద్ లో ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు.

2 లో



## మొయినాబాద్ లో వీర రాఘవరెడ్డి పై దాడి

**హైదరాబాద్:**
రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్‌రంగరాజన్‌పై రాఘవరెడ్డి అనే వ్యక్తి దాడి చేయడం అప్పట్లో సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. తాజాగా వీర రాఘవ రెడ్డిపై దాడి జరిగింది. గురువారం (మే 1) కండిషన్ బెయిల్‌పై మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వస్తుండగా వీర రాఘవ రెడ్డిపై 20 మంది గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. పోలీస్ స్టేషన్‌లో సంతకం చేసి తిరిగి వచ్చి ఓ టీ స్టాల్ వద్ద ఆగిన వీర రాఘవరెడ్డిపై దుండగులు ఎటాక్ చేశారు. దుండగుల దాడిలో వీర రాఘవ రెడ్డి గాయపడ్డాడు. గమనించిన స్థానికులు అడ్డు రావడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం వీర రాఘవ రెడ్డి మొయినాబాద్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు.

2లో..

## తెలంగాణలో కులగణన తూతూమంత్రమే

**ఢిల్లీ:**
బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. దిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు.“2011 జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగపడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది.




2 లో

## మరో 2 ఏళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కంప్లీట్ చేస్తం:



2 లో

**నాగర్ కర్నూల్:**
మరో రెండేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు కంప్లీట్ చేస్తామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం (మే 1) ఉత్తమ్ కుమార్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎల్బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరమని.. మృతుల కుటుంబ సభ్యులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. టన్నెల్?లో ఇంకా దొరకని ఆరు మృతదేహాల బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నామన్నారు.



## బీజేపీ ఎంపీ ఈటలకు హైకోర్టులో చుక్కెదురు

**హైదరాబాద్:**
బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. తనపై దాఖలైన కేసును కొట్టేయాలని ఆయన చేసిన అభ్యర్థన పిటిషన్‌ను గురువారం న్యాయస్థానం కొట్టేసింది.ఘట్‌కేసర్‌లోని కొర్రెములలో శ్రీహర్ష కన్‌స్ట్రక్షన్ సెక్యూరిటీ గార్డుపై ఈటల రాజేందర్ చేయి చేసుకున్నారని అభియోగం ఉంది. సెక్యూరిటీ గార్డు ఫిర్యాదు మేరకు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు ఈటలపై కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని ఆయన హైకోర్టును ఆశ్రయించారు.అయితే కేసులో ప్రాథమిక ఆధారాలున్నందునే పోలీసులు కేసు నమోదు చేశారని, ఈ దశలో కేసును కొట్టేయొద్దని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం.. ఈటలపై నమోదైన కేసును కొట్టేసేందుకు నిరాకరించింది. కేసు గురించి కింది కోర్టులోనే తేల్చుకోవాలని ఈటలకు సూచిస్తూ పిటిషన్‌ను కొట్టేసింది.

# సంపాదకీయం

## పదునైన వ్యూహంతో...



ప్రతీకారం దిశగా ఒక్కో అడుగే పడుతోంది. పహల్గాం సమీపంలో వారం రోజుల క్రితం 26 మంది పర్యాటకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదుల వేటకు రంగం సిద్ధమవుతోంది. దాడి ఎప్పుడు ఎక్కడ ఏ విధంగా జరగాలో నిర్ణయం తీసుకునే స్వేచ్ఛను త్రివిధ దళాధిపతులకు ఇస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మంగళవారం తీసుకున్న నిర్ణయం అసాధారణమైనది. దాంతోపాటు జాతీయ భద్రతా సలహా బోర్డు(ఎన్ఎస్ఏబీ)ను బుధవారం పునర్వ్యవస్థీకరించటం కూడా కీలక పరిణామం. 'రా' మాజీ చీఫ్ అలోక్ జోషి సారథ్యంలో ఏర్పాటైన ఈ బోర్డు జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్‌కు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందజేస్తుందంటు న్నారు. పదునైన వ్యూహం, పక్కా ప్రణాళిక, మెరికల్లాంటి దళాలను కీలక ప్రాంతాల్లో మోహరించటం వగైరాలన్నీ ఇలాంటి సమయాల్లో అత్యంత అవసరం. ఇప్పటికే పహల్గాం మారణకాండను తక్కువ చేసి చూపటానికి పాకిస్తాన్ చేయాల్సిందంతా చేస్తోంది. దాదాపు 45 యేళ్లుగా దాని వ్యూహం ఇదే. ఒకపక్క ఎల్ఓసీలో వరసగా కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూ, సరిహద్దుల్లో నిఘా రాడార్లు, యుద్ధ సామగ్రి తరలిస్తూ మరోపక్క అమెరికా తదితర దేశాలముందు తన అమాయ కత్వాన్ని చాటుకోవటానికి ప్రయత్నిస్తోంది. మారణకాండ గురించి 'నమ్మదగ్గ సమాచారం' ఇస్తే చర్యలు తీసుకుంటామని చెప్పటం ఇప్పటి షెహబాజ్ సర్కార్‌కి మాత్రమే కాదు... కుట్రపూరితంగానో, ఎన్నికల మాటున సైన్యం ప్రాపకంతోనో అధికారాన్ని చేజిక్కించుకుంటూ వస్తున్న పాక్ అధినేతలందరికీ అలవాటైన విద్య. దీనికి ఎక్కడో అక్కడ అడ్డుకట్ట పడటం తప్పనిసరి. అందుకే ప్రభుత్వ తాజా నిర్ణయం అన్నివిధాలా ఆహ్వానించదగ్గది. మన సహనాన్ని చేతగానితనంగా, మన సుహృద్భావాన్ని అశక్తతగా భావించటం పాకిస్తాన్‌కు అలవాటైంది. మొన్న జరిగిన మారణకాండ అనంతరం దేశవ్యాప్తంగా ప్రజలందరూ ప్రతీకారేచ్ఛతో రగులుతున్నారు. కేవలం దాన్ని సంతృప్తిపరచటమే అంతిమ లక్ష్యం కారాదు. తాజా దాడిలో పాకి స్తాన్ సైన్యంలో పారా కమాండోగా పనిచేసిన హాషీం మూసా అనే ఉగ్రవాది పాల్గొనటాన్నిబట్టి చూస్తే ఐఎస్ఐ పాత్రవుందని అర్థమవుతోంది. ఇలాంటివి నివారించాలంటే సరిహద్దుల్లో పటిష్టమైన నిఘావుండాలి. దాంతోపాటు వేర్వేరు సమయాల్లో జరిగిన దాడుల స్వభావాన్ని అధ్యయనం చేయాలి. నిరుడు అక్టోబర్‌లో మధ్య కశ్మీర్‌లో ఏడుగురు కార్మికులను పొట్టనబెట్టుకున్నది మొదలు మొన్నటి పహల్గాం మారణకాండ వరకూ జరిగిన నాలుగు ఉదంతాల్లో కీలకపాత్ర పోషించింది మూసాయే అంటున్నారు. అదే నిజమైతే మన నిఘా వ్యవస్థ సక్రమంగా లేదని భావించాలి. మొన్న విపక్షాలతో జరిగిన సమావేశంలో కూడా కేంద్ర ప్రభుత్వం నిఘా వైఫల్యం ఉన్నదని అంగీకరించింది. కనుక పాకిస్తాన్ ప్రాపకంతో చెలరేగుతున్న ఉగ్రవాదులను గురిచూసి కొట్టటానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్టే మన నిఘా వ్యవస్థను కూడా మరింత పటిష్టం చేయాలి. జవాబుదారీ తనాన్ని నిర్ధారించాలి. ఉగ్రవాదులు మన లోటుపాట్లేమున్నాయో చూసుకునే దాడులకు దిగుతారు. ఆ పని మన నిఘా వర్గాలు చేయగలిగితే ఉగ్రవాదుల్ని నిరోధించటంతోపాటు వారిని చాకచక్యంగా పట్టి బంధించటానికి కూడా వీలవుతుంది. అప్రమత్తత లోపించటంవల్ల నిరాయుధ పౌరుల ప్రాణాలు మాత్రమేకాదు... స్థానికుల జీవిక కూడా దెబ్బతింటుంది. తాజాగా ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో కశ్మీర్‌లోని 50కి పైగా పర్యాటక స్థలాలను మూసివేసినట్టు అధికారులు ప్రకటిస్తున్నారు. అంటే కొన్ని వేల కుటుంబాల ఉపాధి దెబ్బతింటుంది. మున్ముందు తెరిచినా అటువైపు వెళ్లేందుకు పర్యాటకులు జంకుతారు గనుక ఆ రంగం కోలుకోవటానికి చాలా సమయం పడుతుంది. అన్నిటికన్నా మన నేతలు మాటలూ, చేతలూ అదుపులో పెట్టుకోవటం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరం. రెండు పక్షాలు పరస్పరం తలపడుతున్నప్పుడు ఎవరి బలం ఎక్కువన్న దాన్నిబట్టి ఫలితం ఆధారపడి వుండదు. ఎవరు కలిసికట్టుగా ఉన్నారో, ఎవరు మెరుగైన వ్యూహం పన్ను తున్నారో, ఎవరి ఎత్తుగడలు సరైనవో వారినే విజయం వరిస్తుంది. జరిగిన భద్రతాలోపాలకు బాధ్యులెవరో నిర్ణయించాలని అనటం, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరటం వరకూ ఎవరికీ అభ్యంతరం ఉండదు. నిర్మాణాత్మకమైన విమర్శలూ ఆహ్వానించదగ్గవే. కానీ ప్రధాని చిత్రాన్ని ఒక పార్టీ తప్పుడుగా చిత్రిస్తే, మరొకరు దానికి జవాబుగా విపక్షనేత వెన్నుపోటుకు సిద్ధంగా వున్నట్టు మరో చిత్రాన్ని సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాంగ్రెస్ నేతల్ని పాకిస్తాన్ పొమ్మంటూ ఉచిత సలహా ఇచ్చారు. 26 మంది అమాయకుల ఉసురు తీసిన ఉగ్రవాదులను ఏరిపారేయటానికి ఏం చేయాలన్న అంశంలో మన భద్రతా వ్యవస్థ తలమునకలై వుంది. ఈ పరిస్థితుల్లో ఐక్యతను చాటి ఆదర్శంగా వుండాల్సిన నాయకులు దిగజారుడు పోస్టులతో అధ్వాన్నంగా ప్రవర్తిస్తున్నారు. ఇదంతా దేశభక్తి అనే భ్రమలో వీరు కాలక్షేపం చేస్తున్నారు. వీరిని చూసి అనుచరగణాలు మరింత రెచ్చిపోతున్నాయి. మతం పేరిట, ప్రాంతం పేరిట విద్వేషాలు రెచ్చగొడుతున్నాయి. ఫలితంగా వేర్వేరు ప్రాంతాల్లోని కశ్మీరీ చిరువ్యాపారుల పైనా, విద్యార్థుల పైనా దాడులు జరుగుతున్నాయి. ఇదంతా మనపై మనమే యుద్ధం చేసుకోవటం. శత్రువుపై సమష్టిగా పోరాడాల్సిన సమయంలో బాధ్యత మరిచి అంతర్గత కలహాలకు దారితీసేలా ప్రవర్తించటం, పైస్థాయి నేతల ప్రాపకానికి వెంపర్లాడటం అత్యంత హీనం. పాపం. సక్రమంగా మాట్లాడటంరాని నేతలు కొన్నాళ్లయినా నోరుమూసుకోవటం ఉత్తమం.

## రీల్స్ పిచ్చి..
## మరో యువకుడి దుర్మరణం

మొదటిపేజీ తరువాయి

అర్బాజ్ తో పాటు రీల్స్ చేయడానికి మరో ఇద్దరు యువకులు కూడా వెళ్లారు. అయితే నదీ తీరంలో అర్బాజ్ ను వారిద్దరూ కెమెరాతో షూట్ చేసే క్రమంలోనే ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. కుమారుడు మృతితో కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. పోస్ట్ మార్టం కోసం మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా, ఇటీవల హైదరాబాద్ లోని జవహర్‌నగర్‌లో రీల్స్ చేస్తూ తరుణ్(17) అనే యువకుడు క్వారీ గుంతలో పడి మృతి చెందిన సంగతి తెలిసిందే. రీల్స్ ప్రభావంతో తరుణ్ తన ఆరుగురి స్నేహితులతో కలిసి ఓ క్వారీ దగ్గర ఫోటో షూట్ చేస్తుండగా ఈ విషాదం జరిగింది. స్నేహితులతో ఈత కొడుతూ ఫొటోలు దిగుతూ లోతును గమనించకపోవడంతో ఈత రాక ప్రాణాలు కోల్పోయాడు.

కొంతమందిలో సోషల్ మీడియా పిచ్చి రోజురోజుకీ పెరిగిపోతుంది. చిన్నపిల్లల నుంచి ముసలివాళ్ల వరకు సోషల్ మీడియా వాడకం విపరీతంగా పెరిగిపోవటంతో.. ఆ క్రేజ్‌ను ఉపయోగించుకుని ఓవర్ నైట్ స్టార్ కావాలని పిచ్చి పిచ్చి ప్రయత్నాలన్నీ చేస్తున్నారు. త్వరగా ఫేమస్ అయిపోవాలని, తమ వీడియోలు వైరల్ అవ్వాలని కొన్నిసార్లు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇలాంటి చేష్టలు చేయకూడదని ఎంతమంది చెప్పినా తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవడం లేదు.

## ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్

మొదటిపేజీ తరువాయి

'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీ-స్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించగా, కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటు-లు అమితాబ్ బచ్చన్ , రణ్‌బీర్ కపూర్ , దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టు-కుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.

## సమ్మె ఆలోచన విరమించుకోండి

మొదటిపేజీ తరువాయి

ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన ముడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు- అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటు-ంబం మాత్రం కోట్లు- వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటు-న్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## హైదరాబాద్‌లో జోరుగా ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్.. భారీగా నగదు సీజ్

మొదటిపేజీ తరువాయి

దోమలగూడ పీఎస్ పరిధిలోని హిమాయత్ నగర్ లో ని స్ట్రీట్ నెంబర్ 8 లోని ఓ అపార్ట్ మెంట్ లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో సెంట్రల్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులుదాడులు చేశారు. బెట్టింగ్ నిర్వహిస్తున్న ముగ్గురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రూ. లక్షా 20 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా బెట్టింగ్ యాప్స్ ఇన్ స్టాల్ చేసిన సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ కావడంతో జోరుగా క్రికెట్ బెట్టింగ్ లు నడుస్తున్నాయి. లోన్ యాప్స్‌నిర్వాహకుల వేధింపులు తట్టుకోలేక కొందరు ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్‌యాప్స్‌పై నిషేధం ఉన్నా కూడా రోజుకు వందల్లో యాప్స్‌పుట్టుకొస్తున్నాయి. యూ ట్యూబ్, సోషల్‌మీడియా, వెబ్‌సైట్లలో వంద పెడితే వెయ్యి అంటూ బెట్టింగ్‌యాప్స్ ప్రకటనలు ఇస్తున్నాయి. ఆశ పెట్టి చివరకు జనాల జేబులకు చిల్లుపెడుతున్నాయి. వన్ ఎక్స్ బెట్, మెగాపరి, మేట్‌బెట్, బెట్365, డఫ్ఫా బెట్‌లాంటి వెబ్‌సైట్స్, యాప్స్‌లో ప్రస్తుతం బెట్టింగ్‌జోరుగా నడుస్తుంది. సాధారంగా ఆన్‌లైన్ బెట్టింగ్స్‌లో నష్టపోయిన బాధితులు పోలీసులకు కంప్లయింట్ చేయడంలేదు. ఇదే అదనుగా నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. పోలీసుల దృష్టికి వెళ్లిన సైట్లను మాత్రమే బ్లాక్ చేస్తున్నారు.

## మరో 2 ఏళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కంప్లీట్ చేస్తాం:

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ పరంగా ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం చెల్లించామని తెలిపారు. జియో లాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశామని క్లారిటీ ఇచ్చారు. ఆరు మృతదేహాల ఉన్న ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉందని.. రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో సహాయక చర్యలు ఆపేశామని తెలిపారు. ఎస్ఎల్బీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్ టెక్నికల్ ఎక్స్పర్ట్స్ కమిటీ వేశామని చెప్పారు.

2026 మార్చి 31 వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు వేగంగా కంప్లీట్ చేసి.. 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామన్నారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నామని తెలిపారు. పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు.

బీఆర్ఎస్ హయాంలో కృష్ణా నది జలాల కేటాయింపులో పాలమూరు, నల్లగొండకు తీరని అన్యాయం జరిగిందన్నారు. 819 టీఎంసీల కృష్ణ జలాలను ఆంధ్రకు కేటాయిస్తుంటే బీఆర్ఎస్ పాలకులు చోద్యం చూశారని ధ్వజమెత్తారు. కేవలం 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు వాటా దక్కిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారని మండిపడ్డారు.

## తెలంగాణ, ఆంధ్రా సరిహద్దులో ఉద్రిక్తత!

మొదటిపేజీ తరువాయి

తమను అనుమతించాలంటూ బ్రిడ్జిపై అడ్డంగా లారీలు పెట్టి ఆంధ్రా లారీ డ్రైవర్లు ఆందోళనకు దిగారు. ప్రతిగా తెలంగాణ నుంచి వస్తున్న లారీలను సైతం వాళ్లు అడ్డుకున్నట్లు సమాచారం. దీంతో నాలుగు గంటలుకు పైగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వాడపల్లి బ్రిడ్జి వద్ద ఐదు లారీలను పోలీసులు అదుపులోకి తీసుకుని సీజ్ చేయడం, అందుకు కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయని చెప్పడమే ఈ మొత్తం పర్యవసనానికి కారణంగా తెలుస్తోంది. ఈ ఉద్రిక్తతలపై ఇరు రాష్ట్రాల అధికారులు స్పందించాల్సి ఉంది.

## తెలంగాణలో కులగణన తూతూమంత్రమే

మొదటిపేజీ తరువాయి

అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు" అని కిషన్‌రెడ్డి ఆరోపించారు.

## మొయినాబాద్ లో వీర రాఘవరెడ్డి పై దాడి

మొదటిపేజీ తరువాయి

**వీర రాఘవ రెడ్డి ఎవరు..సైన్యం..**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం కొప్పవరం గ్రామానికి చెందిన కొవ్వూరి వీర రాఘవరెడ్డి రామరాజ్యం పేరుతో ప్రైవేట్ సైన్యం నడిపిస్తున్నాడు. దేశంలో రామరాజ్యం ఏర్పాటు కావాలని.. ప్రచారం చేస్తుంటాడు. పదో తరగతి పాసైన లేదా ఫెయిల్ అయిన యువకులను తన సైన్యంలో రిక్రూట్ చేస్తూ వస్తున్నాడు. 5 కిలో మీటర్లు నడిచే సామర్థ్యం, రెండు కిలో మీటర్లు పరిగెత్తే సామర్థం ఉండాలి. వయసు 20 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి. ఒక్కొక్కరికి రూ.20వేల జీతం .

యువతను తన సైన్యం చేర్చుకుంటూ వాళ్లతో ఇలాంటి దౌర్జన్యాలు చేయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చిలుకూరు బాలాజీ అర్చకుడు రంగరాజన్‌ను తన రామరాజ్యం సైన్యంలో చేరాలంటూ ఒత్తిడి చేశాడు. చేరను అన్నందుకు ఆయన ఇంటిపై దాడి చేశాడు వీర రాఘవ రెడ్డి. అతని కుమారుడిని తన ప్రైవేట్ సైన్యంతో కొట్టించాడు. గతంలో హైదరాబాద్ అబిడ్స్‌లో కూడా వీర రాఘవరెడ్డిపై దాడి కేసు నమోదు అయ్యింది.

## లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులు
### తమిళనాట రైతు బలవన్మరణం

లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులకు ఒక రైతు బలయ్యాడు. వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన తమిళనాడులోని సేలం జిల్లాలో జరిగింది. తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీలో బలవంతపు రికవరీ పద్ధతులను అరికట్టడానికి బిల్లును ఆమోదించిన రెండు రోజులకే ఈ మరణం సంభవించింది. జిల్లాలోని వళపడికి చెందిన తుక్కియంపాలయం నివాసి అయిన 55 ఏళ్ల వడివేలు, తన భూమిని తాకట్టుపెట్టి ఓ ప్రైవేట్ బ్యాంక్ నుంచి రూ. 4.80 లక్షల అప్పు తీసుకున్నాడు. ఏప్రిల్ 10న వాయిదా చెల్లించకపోవడంతో, మంగళవారం బ్యాంక్ లోన్ రికవరీ ఏజెంట్లు- వడివేలుని వేధించడం ప్రారంభించారు. బకాయి చెల్లించడానికి గడువు ఇవ్వడానికి కూడా నిరాకరించారు. దీంతో వేధింపులు భరించలేక వడివేలు పురుగుల మందు తాగి మరణించినట్లు- సమాచారం. రైతు మరణంతో గ్రామ ప్రజల్లో ఆగ్రహావేశాలు నెలకున్నాయి. న్యాయం కోరుతూ రైతు మృతదేహాన్ని తీసుకోవడానికి నిరాకరించారు. ఆ తర్వాత వజపాడి పోలీసులు ప్రైవేట్ బ్యాంక్ మేనేజర్‌ని ప్రశ్నించేందుకు అదుపులోకి తీసుకున్నారు. దీంతో రైతు మృతదేహాన్ని తీసుకునేందుకు కుటుంబీకులు అంగీకరించారు.

# మహిళా అగ్రికల్చర్ కళాశాల తరలింపు ఉపసంహరించుకోవాలి

**- జగిత్యాల జిల్లాలోనే అగ్రికల్చర్ కళాశాలను యధాతథంగా కొనసాగించాలి**

**- లేదంటే పోరాటాన్ని ఉదృతం చేస్తాం**

**జగిత్యాల (మన వెలుగు) మే 01 :**
గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళ అగ్రికల్చర్ కళాశాలను జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేసింది. అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవతో జిల్లాలో అగ్రికల్చర్ మహిళా కళాశాల ఏర్పాటయింది.వెల్గటూరు మండలం లోని స్తంభంపల్లి వద్ద శాశ్వత భవన నిర్మాణానికి 70 ఎకరాల స్థలాన్ని సైతం గుర్తించడం జరిగింది. అప్పటివరకు తరగతులు కొనసాగించేందుకు వీలుగా, విద్యా సంవత్స రాన్ని మొదలుపెట్టేందుకు తాత్కాలికంగా కోరుట్లలోనీ ప్రభుత్వ భవనంలో తరగతులను ప్రారంభించి కొనసాగిస్తు న్నారు. వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న ఇక్కడికి ప్రాంత ప్రజలకు, ఇక్కడి విద్యార్థినిలు వ్యవసాయ విద్యను అభ్యసిస్తూ ఉన్నతంగా ఎదిగేందుకు అవకాశం ఉంది. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంతో ఇక్కడి కళాశాలను



సిద్దిపేట జిల్లాలోని బెజ్జంకి ప్రాంతానికి తరలించేందుకు సిద్ధమయింది. దీన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. ఇది మన జగిత్యాల జిల్లాకు జిల్లా అభివృద్ధికి, నిరోదకం ఈ ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం అని అన్నారు. ఏఐఎస్ఎఫ్జిల్లా కన్వీనర్ అక్రమ్ మాలిక్ మాట్లాడుతూ...ఈ ప్రాంతానికి మీరు అదనంగా యూనివర్సిటీ, విద్యాసంస్థలు, పరిశ్రమలను తీసుకువచ్చి నెలకొల్పల్సింది పోయి ఇప్పటికే ఉన్న కళాశాలను మరోచోటికి తరలించడం దుర్మార్గం. ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి లేదంటే మరింత ఉధృత పోరాటానికి కార్యచరణ సిద్ధం చేస్తాం అన్నారు. జగిత్యాల కార్యదర్శి వినోద్ కుమార్ మాట్లాడుతూ... కళాశాల ఇక్కడే కొనసాగితే ఇక్కడి ప్రాంత బాలికలు ఎక్కువమంది వ్యవసాయ విద్య అభ్యసించేందుకు అవకాశం ఉంటుంది. తద్వారా ఇక్కడి ప్రాంతంలో వ్యవసాయంలో నూతన ఒరవడులు, సాంకేతికత వినియోగం, ఉత్పాదకత పెంచేందుకు పరిశోధనలు పెరుగుతాయి అన్నారు. బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వంశి మాట్లాడుతూ...గత



ప్రభుత్వంలో నాటి మంత్రి కొప్పుల ఈశ్వర్ దూరదృష్టితో ఇక్కడి ప్రాంత అభివృద్ధి కోసం కళాశాల మంజూరు కోసం కృషి కృషి చేస్తే ప్రస్తుత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో ఇప్పటికే కొనసాగుతున్న కళాశాలను బయటకు తరలించేందుకు సిద్ధం కావడం ఇక్కడే ప్రజాప్రతినిధుల చేతగానితనానికి నిదర్శనం అన్నారు. మాదిగ ఫెడరేషన్ ఎమ్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాకేష్ మాట్లాడుతూ...ప్రగతి నిరోధక, అభివృద్ధి రహిత నిర్ణయాన్ని అందరూ ముక్తకంఠంతో ఖండించాలి అన్నారు. మైనారిటీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు షోహెల్ మాట్లాడుతూ...అగ్రికల్చర్ మహిళా కళాశాల తరలింపును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి లేదంటే జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యావేత్తలు మేధావులు విద్యార్థి సంఘాలు రైతులు, మహిళలు అన్ని వర్గాల ప్రజల తో కలిసి మా పోరాటాన్ని ఉద్ధృతం చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ బిఆర్ఎస్వి నాయకులు వెంకటేష్ విద్యార్థి సంఘాల నాయకులు రాజు నరేష్ ప్రతాప్ మధు రాకేష్ మనోహర్ గంగాధర్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# 139వ మే డే జయంతి ఉత్సవాలు



**మెట్ పల్లి (మన వెలుగు) మే 01:**
జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో 139వ మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం డి ఉస్మాన్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ హమాలీ సంఘం,సెంట్రింగ్ సంఘం, మున్సిపల్ కార్మిక సంఘం,వెల్లుల్ల రోడ్ లోని భవననిర్మాణా కార్మిక సంఘాలతో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉస్మాన్ మాట్లాడుతూ...కార్మికులందరికి 139వ మేడే శుభాకాంక్షలు తెలిపారు. మేడే కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ జరుపుకునే కార్యక్రమం అని అన్నారు. ఎందరో కార్మికుల త్యాగ ఫలితంగా మనకు 44 కార్మిక చట్టాలు అమలులోకి వస్తే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వాటిని రద్దుచేసి కేవలం నాలుగు కార్మిక చట్టాలను అమలు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. పూర్వ చట్టాల అమలుకై దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల ధర్నాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కార్మికులను కోరారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి 44 చట్టాలను అమలుపరిచే వరకు కార్మిక సంఘాలతో నిరంతరం ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు సోమిడి రాజయ్య, సెంట్రింగ్ సంఘం అధ్యక్షులు పొట్ట ప్రసాద్, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు బర్ల లక్ష్మణ్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఏశమేని గణేష్,ప్రధాన కార్యదర్శులు,ఉపాధ్యక్షులు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దడువాయి యూనియన్ జెండాను ఆవిష్కరించిన రూరల్ ఎమ్మెల్యే





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 01:**
ప్రపంచ కార్మిక దినోత్సవం 139 మే డే సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ శ్రద్ధానంద్ గంజ్ దడువాయు యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి,ఐ ఎన్ టి యు సి నాయకులు మల్యాల గోవర్ధన్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేడే జెండాను భూపతిరెడ్డి ఆవిష్కరించారు.,అనంతరం దడువాయి కార్మికుల సమస్యలను ఐ ఎన్ టి యు సి నాయకులు మల్యాల గోవర్ధన్,యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దడువాయి కార్మికులకు 65 ఏళ్ల వయోపరిమితి అంశాన్ని తొలగించాలని కోరారు. మార్కెట్ యార్డులో కార్మిక సంక్షేమ భవానికి గతంలో కేటాయించిన 50 లక్షల నిధులతో నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, నాయకులు అశోక్, ప్రవీణ్,ఉమేష్,కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో

రాహుల్ గాంధీ జోడో యాత్ర లో దేశ ప్రజల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారన్నారు
. జోడో యాత్రలో ప్రధాన అంశం కుల గణన
.కుల గణన చేయాలని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు
. ఇప్పుడున్న కేంద్రం కుల గణన చేస్తాం అని ప్రకటన చేయడం స్వాగతిస్తుందన్నారు
. రాహుల్ గాంధీ ముందు చూపుతో ఉన్నాడు అనడానికి కుల గణన ఒకటి
లిదేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో అన్నారు
రాష్ట్రంలో కుల గణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో
. బీజేపీ వాళ్లు సంకలు గుద్దుకున్న లాభం లేదు
లిరాహుల్ గాంధీకి ఎంత ముందు చూపు ఉందో అర్థం అవుతుందన్నారు
. మోడీ చేయకపోతే... రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఆయనే చేసే వాడు
.లిరాష్ట్ర కుల గణన లెక్కలోకి రాని వారు.. కేంద్ర కుల గణన లో లెక్కకు వస్తారన్నారు
. బీజేపీ వాళ్లకు మింగుడు పడటం లేదని
రెండేళ్ల క్రితమే మోదీ చెప్తే బాగుండేది అనుకుంటున్నారు
.లిరాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుంది అని బీజేపీ నేతలకు మింగుడు పడటం లేదని
. రాహుల్ గాంధీ అనే వరకు మోదీ ఎందుకు ఎదురు చూశాడు..?
రాహుల్ గాంధీకి వచ్చిన ఐడియా..మోదీ కి ఎందుకు రాలేదు

# నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

**- శాంతి భద్రతల పరిరక్షణ కోసం రాత్రి సమయాలో కూడా ప్రత్యేక బృందాలతో విజిబుల్ పొలిసింగ్**

**- రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

**జగిత్యాల (మన వెలుగు) మే 01 :**
జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అధ్యక్షతన నేరాల సమీక్ష సమావేశం నిర్వహించ బడింది. ఈ సమావేశంలో డీఎస్పీలు, సి.ఐ లు వివిధ పోలీస్ స్టేషన్ల నుంచి ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ యొక్క సమావేశం లో ప్రధానంగా ఎస్సి ఎస్టీ కేసులపై పురోగతి, జిల్లా వ్యాప్తంగా నమోదైన తాజా నేరాల విశ్లేషణ, నేర నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, సీసీటీవీ వ్యవస్థల ప్రాముఖ్యత మరియు వాటి నిర్వహణ,రాత్రి గస్తీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, మహిళల భద్రతపై,రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రగ్స్ మరియు అసాంఘిక కార్యకలాపాల పై తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పి అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ%ా%. ప్రజల భద్రతను కాపాడేందుకు పోలీసులు నిరంతరం నిబద్ధతతో పనిచేయాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు చట్టలకు లోబడి బాధితులకు సత్వరమే న్యాయం అందించాలని, అదే విధంగా నమోదైన కేసులలో పారదర్శకంగా విచారణ జరిపి నిందితులకు శిక్షపడేలా చూసి బాధితులకు పోలీస్ పై నమ్మకం, భరోసా కలిగించే విధంగా విధులు నిర్వహించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాటుపడుతూ ప్రజా జీవనానికి భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రాత్రి సమయాల్లో ప్రజలు మనపై వున్న నమ్మకానికి తగ్గట్లుగా దొంగతనాలు జరగకుండా అధికారులు



నిరంతరం అప్రమత్తంగా వుంటూ, విజబుల్ పోలిసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేసి చోరీలను నియంత్రించాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఆ యొక్క నేర స్థలంలో తీసుకోవాల్సిన చర్యలు మరియు ఆ యొక్క నేరానికి సంబంధించిన క్లూస్ ను ఏ విధంగా సేకరించాలి అనే అంశాలపై డాక్టర్ ఎస్ శ్రీనివాస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గారిచే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గడిచిన ఏప్రిల్ నెలలో మూడు కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు మరొక కేసులో 10 సంవత్సరాలు జైలుశిక్ష విధించడంలో కృషిచేసిన పి.పి మల్లికార్జున్, అడిషనల్ పీ.పీ మల్లేశం ను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి ప్రశంస పత్రం అందజేశారు. హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రశాంతంగా జరగడం లో, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి భీమ్ రావు, డిఎస్పిలు రఘు చంధర్, రాములు, మరియు డిసిఆర్బి,ఎస్బి,ఐటి కొర్, సిసిఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీఖాన్, రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇనస్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,వేణు మరియు సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి,రవి,నిరంజన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సురేష్ ,మరియు ఎస్ఐలు,డిసిఆర్బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ భారతి పై పోలీస్ అధికారులకు అవగాహన

**జగిత్యాల (మన వెలుగు) మే 01 :**





రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి- 2025 చట్టంపై పోలీస్ అధికారులకు అవగాహన పెంచే ఉద్దేశంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక శిక్షణా శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ,అదనపు ఎస్పీ, డీఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ భూ భారతిలోని ముఖ్య అంశాలను, ప్రయోజనాలను ప్రజెంటేషన్ రూపంలో వివరించారు. ప్రభుత్వ భూముల రక్షణ, ప్రజల హక్కుల హామీ, భూ వివాదాల పరిష్కారంలో పారదర్శకత పెంపు వంటి అంశాలపై స్పష్టతనిచ్చారు. భూ సమస్యల గురించి వచ్చి ఫిర్యాదుల పట్ల పోలీస్ శాఖ వ్యవహరించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు.

## గ్రూప్-1,గ్రూప్-3 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి కృషి చేసిన అదనపు ఎస్పీకి ప్రసంశ పత్రం



**జగిత్యాల (మన వెలుగు) మే 01 :**
జిల్లాలో గ్రూప్-1, గ్రూప్-3 2024 పరీక్షలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇతర శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన జిల్లా పోలీస్ నోడల్ అధికారి అధనవు ఎస్పీ భీమ్ రావుకి అప్పటి టీజీపిఎస్సి చైర్మన్ మహేందర్ రెడ్డి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అదనపు ఎస్పీని అభినందించి వారికి ప్రశంస పత్రాలను అందజేసి భవిష్యత్తులో కూడా సమర్ధవంతంగా విధులను నిర్వహించాలని కోరారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి





**- రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్.**

**హైదరాబాద్ సిటీ ఇంచార్జ్ (మన వెలుగు) మే 01 :**
రాచకొండ పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో మల్కాజిగిరి జోన్ లోని నేరేడ్ మెట్ సీపీ కార్యాలయంలో మెగా హెల్త్ క్యాంప్ ను విజయవంతంగా నిర్వహించారు. రాచకొండ కమిషనర్, ఆర్కేఎస్సీ చైర్మన్ జి.సుధీర్ బాబు ఐపీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 300 మందికి పైగా వైద్య సేవలను అందుకున్నారు. అనంతరం రాచకొండ సిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల దృష్టి సారించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ ఆరోగ్య శిబిరంలో మామోగ్రఫీ, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు నోటి క్యాన్సర్ స్క్రీనింగ్తో పాటు ఎక్స్రే మరియు అల్ట్రాసౌండ్ స్కానింగ్తో సహా వివిధ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు అందించారు. దీనికి అదనంగా, సోలిస్ ఐ కేర్ హాస్పిటల్స్ డిజిటల్ ఉచిత కంటి పరీక్ష అందించగా, సౌజన్య దంత సంరక్షణ ఆసుపత్రులు దంత సంరక్షణకు అవసరమైన పరికరాలు మరియు మౌలిక సదుపాయాలను అందించాయి. డాక్టర్ కె.కల్పన రఘునాథ్ క్యాన్సర్ ని ముందుగానే గుర్తించడం, దాని నివారణ చికిత్సా, జీవనశైలి మార్పులపై అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డీసీపీలు పద్మజ ఐపీఎస్, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, ఉమెన్ సేఫ్టీ డిసిపి ఉషా విశ్వనాథ్, డిసిపి అడ్మిన్ ఇందిరా, డిసిపి సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, ఉమెన్ ఫోరం జాయింట్ సెక్రటరీ రాధిక నాథ్, ఆర్కేఎస్సీ చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సేవలు అభినందనీయం

**- నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 01:**
జర్నలిస్టులు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ అన్నారు. ప్రతి యేటా వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం ఆదర్శనీయమన్నారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఏసీపీ




నారాయణ ప్రారంభించారు. జిల్లాలో ఎండలు మండుతున్నాయని వివిధ పనుల కోసం నగరానికి వచ్చే ప్రజలు మంచి నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. వేసవి దప్పిక తీర్చేందుకు జర్నలిస్టుల తరహాలో స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని పిలువునిచ్చారు. మైనర్ డ్రైవింగ్ పై నిరంతరం స్పెషల్ డ్రైవ్ యూ ఉంటాయని పేరెంట్స్ తమ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. మైనర్ లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# కార్మిక ప్రయోజనాలను కార్మికలోకం సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా జడ్జి భరత లక్ష్మీ**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 01 :** ప్రభుత్వ కార్మిక శాఖ ద్వారా లభిస్తున్న కార్మిక ప్రయోజనాలను కార్మికలోకం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ జి. వి.ఎన్ భరత లక్ష్మీ విన్నవించారు. మేడే సందర్భంగా జిల్లాకోర్టు ప్రాంగణంలోని న్యాయసేవ సదన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రదానోపన్యాసం చేశారు. పని చేసే విధానంలో తేడాలున్నాయి కానీ పనిలో తేడాలు లేవని ఆమె పేర్కొన్నారు. అన్ని రకాల కార్మికుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని వాటిని కార్మికుల దరికి చేర్చాలని కోరారు. కార్మికులు కష్ట జీవులని వారి కష్టానికి తగిన




ప్రతిఫలం అందాలని ఆమె అన్నారు. అదనపు జిల్లాజడ్జిలు ఆశాలత,హరీష లు మాట్లాడుతూ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్మిక ప్రయోజనాలే పరమావదిగా పని విధానం కలిగి ఉన్నదని తెలిపారు. కార్మికులకు చట్టసంబంధిత విషయాలలో




న్యాయవిజ్ఞానాన్ని అందించడానికి మరింత శ్రామిస్తామని న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ భాస్కర్ రావు తెలిపారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిల్ల సాయరెడ్డి, ప్రధాన కార్యదర్శి మానిక్ రాజు ప్రసంగిస్తు న్యాయసేవ సంస్థ సామాజిక సేవల్లో తమవంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, సంస్థ పర్యవేక్షకురాలు శైలజ రెడ్డి ,కార్మికులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ఆలోచనను అనుసరించిన కేంద్ర ప్రభుత్వం

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 01:** కుల గణన కూడా చేస్తామని చెప్పి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తీరు అభినందనియమని,దేశంలో కులగణనకు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోవడం అనేది ప్రజల పక్షాన 5 సంవత్సరాలు నిరంతరం కేంద్రం పై ఒత్తిడి తెచ్చిన నాయకులు రాహుల్ గాంధీ కే ఈ ఘనత దక్కుతుంది అని అన్నారు.గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ నిన్నటి రోజు జనగణనలో భాగంగా దేశంలో ఎవరి వాట ఎంతనొ వారు తీసుకోవాలని ఆలోచించే వ్యక్తి రాహుల్ గాంధీ ,సంపన్నుల కంటే పెదవారి కోసం ఎక్కువ ఆలోచన ఉన్న వ్యక్తి రాహుల్ గాంధీ ,దేశ స్వాతంత్యంలో ప్రాణాలు అర్పించిన కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిగా దేశంలో కులగణన జరుగుతేనే ఓబీసీలకు న్యాయం జరుగుతుందని నమ్మిన వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు.కులగణన చేసే ప్రక్రియలో అన్ని వర్గాల వారి ఆలోచన తీసుకొని దానికి అన్ని రకాలుగా సబ్ కమిటీ ఏర్పాటు చేసి వేలాది మంది నిర్ణయాలు తీసుకొని కులగణనా చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని,అందుకే రాహుల్ గాంధీ దేశంలో కులగణన చేసే ప్రక్రియలో తెలంగాణను రోల్ మోడల్ గా తీసుకోవాలని చెప్పడం జరిగిందనీ,దేశానికే రాష్ట్రాన్ని




రోల్ మోడల్ గా చేసిన రేవంత్ రెడ్డి సహచర మంత్రి వర్గానికి కృతజ్ఞతఃలు తెలుపుతున్నమ్మనారు. కానీ రాహుల్ గాంధీ కులగణన చేయాలని అన్నప్పుడు చాలా మంది బీజేపీ నాయకులూ కులగణన అవసరం లేదన్నారు అని, ఓబీసీ ల హక్కుల గురించి వారికి జరుగుతున్న అన్యాయాల గురించి తెలియని కేవలం పేరుకే ఓబీసీగా ఉంది గోల్డెన్ స్పూన్ లో పుట్టిన స్థానిక పార్లమెంటు సభ్యులు అరవింద్ ఇప్పుడు మొకం ఎక్కడ పెట్టుకుంటాడు అని ప్రశ్నించారు. దేశం మొత్తం కులగణన జరగాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కచ్చితంగా కులగణనా చేసి తీరుతామని చెప్పిన రాహుల్ గాంధీ ఆలోచన ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పిన విధంగా రాహుల్ గాంధీఆలోచన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన సహచర మంత్రివర్గం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా కులగణన పూర్తి చేయడం జరిగిందని అన్నారు.అందుకే కేంద్ర ప్రభుత్వం కులగణన చేసే ప్రక్రియలో తెలంగాణా రోల్ మోడల్ గా తీసుకోవాలని రాహుల్ గాంధీ చెప్పడం జరిగిందనీ,దేశం మొత్తం కులగణన అమలు చేయడం అనేది రాహుల్ గాంధీ మరియు దేశ ప్రజల విజయమని మానాల మోహన్ రెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆయన ఆలోచన సరళితో దేశంలో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు.అందులో భాగంగా రాహుల్ గాంధీ గారి ఆలోచన మేరకు ఎవరు ఏమనుకున్నా తెలంగాణలో కులగణన చేసి తీరుతామని రేవంత్ రెడ్డి గారు ఆయన సహచర మంత్రులు కులగణన పూర్తి చేశారు. దాని ఆధారంగా దేశంలో కులగణన చేయాలని,రాహుల్ గాంధీ ఆలోచన గుర్తించి కులగణనా అవసరమని భావించి దేశం మొత్తం కులగనానా చేయాలని కేంద్రం ప్రకటించడం నిజంగా రాహుల్ గాంధీ విజయమని అన్నారు. రాహుల్ గాంధీ మాటలను కేవలం ఎన్నికల కొరకు అని ఎగతాలో చేశారు కానీ ఆయన మాటల ప్రకారమే దేశం మొత్తం కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచించింది అని,కామారెడ్డి డిక్లరేషన్ ఆధారంగా కులగణన చేస్తామని అన్నప్పుడు అందరూ నవ్వినారు కానీ ఇప్పుడు రాష్ట్రంలో విజయవంతనగ్ కులగణన అమలు అయిన తీరు అందరూ అభినందిస్తున్నారు అని అన్నారు.దేశం మొత్తం కులగణన అమలు చేయడం అనేది కాంగ్రెస్ విజయం అని, తెలంగాణ ను దేశ మొత్తం రోల్ మోడల్ చూసే విధంగా చేసిన రేవంత్ రెడ్డి ఆయన సహచర మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,జిల్లా %హ్% సెల్ అధ్యక్షులు యాదగిరి,సాయి కిరణ్,శివ తదితరులు పాల్గొన్నారు

## వినూత్న ప్రేమకథతో రాబోతున్న ఐబిఎం ప్రొడక్షన్ హౌస్ మొదటి చిత్రం !!!

వరలక్ష్మీ పప్పుల ప్రజెన్స్ లో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో ఒక చిత్రం రాబోతోంది. యువతను విపరీతంగా ఆకట్టుకునే ప్రయత్నమే ఈ చిత్రం.

ఇప్పటివరకు సందేశం, సామాజిక స్పృహతో సినిమాలు చేసిన దర్శకుడు భాను మొట్టమొదటి సారిగా తన పంథాను మార్చుకొని ఒక స్వచ్ఛమైన ప్రేమ కథను డైరెక్ట్ చేశారు. నలభై తొమ్మిది రోజులు నాన్ స్టాప్ గా షూటింగ్ జరుపుకున్న ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. జూన్ లో ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. యువతను విపరీతంగా ఆకట్టుకునే ఐదు అద్భుతమైన సాంగ్స్ ఈ సినిమాలో ఉన్నాయి.

ఒక పెద్ద సంగీత కుటుంభం నుండి మ్యూజిక్ డైరెక్టర్ ఈ సినిమాతో పరిచయం కాబోతున్నారు, అలాగే ఒక కొత్త టాలెంటెడ్ రైటర్ ఈ చిత్రానికి సంభాషణలు అందిస్తున్నారు. ఈ చిత్రంలో నటించే ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో తెలియనున్నాయి.

డెబ్బై ఐదు చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్ గా చేసిన ఒక అబ్బాయి, పదహారణాల తెలుగు అమ్మాయి ఈ సినిమాలో హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రానికి నిర్వాహణ మద్రి రవికుమార్.

ఐబిఎం ప్రొడక్షన్ హౌస్ సంస్థ లో నిర్మాత కనకదుర్గారావు పప్పుల ఎక్కడా రాజీ పడకుండా సినిమాను గుడ్ ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మించారు. త్వరలో ఈ చిత్ర టైటిల్ మరియు ఫస్ట్ లుక్ ను యూనిట్ సభ్యులు విడుదల చేయబోతున్నారు.

## కార్మిక కర్షక వ్యవస్థలు బాగుంటేనే దేశం బాగుంటుంది

**- ఎల్ఐసి ఎఒఐ అధ్యక్షులు ఆమందు రాజ్ కుమార్**

**జగిత్యాల (మన వెలుగు) మే 01 :** దేశంలో కార్మిక - కర్షక వ్యవస్థలు బాగు పడితేనే దేశం బాగు పడుతుందని ఎల్ఐసి ఎఒఐ అధ్యక్షులు ఆమందు రాజ్ కుమార్ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్. ఐ.సి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ అప్ ఇండియా జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో గురు వారం జగిత్యాల పట్టణంలోని భారతీయ జీవిత భీమా సంస్థ కార్యాలయం ఎదుట కార్మిక జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఎఒఐ అధ్యక్షులు ఆమందు రాజ్ కుమార్ మాట్లాడారు. ఈ దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను, రైతులను (కర్షకులను) ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికీ అనేక కార్యాలయాలలో కార్మికులు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా, దినసరి వేతన కూలీలుగా పని చేస్తున్నారని వివరించారు. వారందరినీ పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలదేనని అన్నారు. ప్రస్తుత ఉద్యోగులతో పాటు ఎల్.ఐ.సి.ఏజెంట్లకు సైతం పెన్షన్ విధానం ప్రవేశ పెట్టాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం ఎల్ఐసి ఎఒఐ సంస్థ సి.ఐ.టి.యు. కు అనుబంధంగా ఎంతో కృషి చేస్తుందని వివరించారు. జెండా ఆవిష్కరణలో పలు రకాల నినాదాలు చేస్తూ ప్రపంచ కార్మిక




దినోత్సవం వర్ధిల్లాలని కోరారు. పలువురు వక్తలు మాట్లాడుతూ కార్మిక వ్యవస్థ, శ్రమ దోపిడీ, ప్రభుత్వాల పాలనా విధానం పై, సంక్షేమ పథకాల అమలుపై భిన్నాభిప్రాయాలు వెలిబుచ్చారు. సెంటీరియన్, హాఫ్ సెంచరియన్ ఏజెంట్లను, సంఘం సేవకులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రేగొండ లక్ష్మి కాంతం, కోశాధికారి మహంకాళి ప్రభాకర్, ఉపాధ్యక్షులు రౌతు నర్సయ్య, ముఖ్య సలహాదారు ఏనుగు గంగారెడ్డి, సహాలహా దారులు, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, కాసారపు లక్ష్మీ నారాయణ, జెల్దా అశోక్, చిలుక లక్ష్మీ నారాయణ, పుల్కం జలపతి, గొల్లపల్లి రాజేశం, ఏనుగు ఆనందరెడ్డి, తాటికొండ వినయ్, వీరబత్తిని శ్రీనివాస్, నిజాం నాగరాజు, గాజుల శ్రీనివాస్, మిఠాయి శ్రీనివాస్, రాజు, లక్ష్మణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చారిత్రకం

**- మోడి, కిషన్ రెడ్డి, అర్వింద్ చిత్రపటాలకు పాలాభిషేకం**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 01 :** జన గణనతోపాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రక నిర్ణయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. కేంద్ర



ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ఆధ్వర్యంలో నగరంలోని నిఖిల్ సాయి చౌరస్తాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీ అర్వింద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రం చేపట్టనున్న జన, కులగణనతో దేశంలోని అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందన్నారు.



దేశాన్ని 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ దేశమంతటా కులగణన చేపట్టలేని ప్రశ్నించారు. తెలంగాణాలో నిర్వహించిన కులగణన చెత్త బుట్టలో వేయడానికే ఉపయోగ పడుతుందని, కాంగ్రెస్ నాయకులే దాన్ని తగలబెట్టారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు,కార్పొరేటర్లు, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు.




**హైదరాబాద్ సిటీ ఇంచార్జ్ (మన వెలుగు) మే 01 :** మేడిపల్లి మండలం బోడుప్పల్, పిర్జాదిగూడ కార్పొరేషన్ లో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించడం జరిగినది. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ కాలనీ, దేవేందర్ నగర్ కాలనీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో పార్టీ సీనియర్ నాయకులు జెండాలు ఎగరవేయడం జరిగినది. మేడే కార్యక్రమాన్ని ఉద్దేశించి రచ్చ కిషన్, లక్ష్మి లు మాట్లాడుతూ మే1 అంటే 'మేడే' దీన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారు. చాలా దేశాల్లో మే డేని సెలవు దినంగా పాటిస్తారు. ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేం. కానీ 1886లో షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని చెబుతారు. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి నినదిస్తూ 1886, మే1న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారు. దానికి మద్దతుగా నాలుగు రోజుల తరవాత షికాగోలోని హే మార్కెట్‌లో చాలామంది ప్రదర్శన నిర్వహించారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు. ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చోటు చేసుకున్నాయి.1890, మే 1న బ్రిటన్‌లోని హైడ్ పార్క్‌లో చేపట్టిన ప్రదర్శనకు దాదాపు 3 లక్షల మంది కార్మికులు హాజరయ్యారు. రోజులో కేవలం 8 గంటలు మాత్రమే పనివేళలు ఉండాలన్నదే ఆ ప్రదర్శనలో పాల్గొన్న వారి ప్రధాన డిమాండ్. ఆ పైన అనేక యూరోపియన్ దేశాల్లో ఇదే నినాదంతో ప్రదర్శనలు జరిగాయి. క్రమంగా షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు కె ప్రమీల, సిహెచ్ మాధవి, దండు రమేష్, కె మహాలక్ష్మి, బాపరాజు, భూతం అయిలయ్య, మహేశ్వరి,దండు మదర్, ఇస్త్రారి,సోమరాజు, బొందయ్య,నరసమ్మ, ఆండాలు,రాజమ్మ,లక్ష్మమ్మ, నాగరాజు,శీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల రక్షణ కోసం..మేడే స్పూర్తితో ఉద్యమిద్దాం

**- ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా పిలుపు**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 01 :** 139వ మేడే సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్, మున్సిపల్ కార్యాలయం




వద్దకు ర్యాలీగా వెళ్లి మేడే జెండా ఆవిష్కరణ, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్ లు మాట్లాడుతూ పనిగంటల తగ్గింపు, మెరుగైన జీవనం కోసం 1886లో అమెరికాలోని చికాగో కార్మికుల పోరాటం, 8మంది అమరుల త్యాగాలతో ప్రపంచ కార్మిక దినం మేడే అవతరించిందన్నారు. ప్రపంచ అభివృద్ధిలో అడుగడుగునా శ్రామికుల త్యాగమే ఉందన్నారు. దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం ఏడు కోట్ల మందికి మాత్రమే ఉద్యోగ, సాంఘిక భద్రత, తగిన వేతనాలు అందుతున్నాయన్నారు. మిగతా 40 కోట్ల శ్రమజీవులకు సరిపడా వేతనాలు, జీవనభద్రత లేదన్నారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను కేంద్ర ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఆమోదించి, అమలు చేయాలని చూడడం వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారబోతున్నారని ఆరోపించారు. మేడే స్పూర్తితో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం కోసం, ఉద్యోగ, సామాజిక భద్రత కోసం పోరాడాలన్నారు. 139 వ మేడే స్పూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా, పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న జిల్లా నాయకులు కిరణ్, రవి, విటల్, లింగం, నాయకులు రాజేశ్వర్ గోవర్ధన్, రాము, సుజాత, యాదమ్మ, శైలజ, శంకర్, శాంతికుమార్, విజయ్, శివకుమార్, హన్మండ్లు, నవీన్, రాజు, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా వివిధ ప్రజాసంఘాల నాయకులు గంగాధర్, లింగం, తిరుపతి, నీలా, వెంకటి, నర్సింగరావు, ఇమానుద్దీన్, ప్రవీణ్, రమేష్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రామ్‌దేవ్ బాబా వ్యాఖ్యలపై దిల్లీ హైకోర్టు ఆగ్రహం

యోగా గురువు రామ్‌దేవ్ బాబా పై దిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. హమ్‌దార్ద్ పానీయం విషయంలో ఆయన చేసిన వ్యాఖ్యలపై దాఖలైన పిటిషన్ విచారిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. "ఎవరి నియంత్రణలో లేకుండా ఆయన తన సొంత ప్రపంచంలో జీవిస్తున్నారు" అని పేర్కొంది.ఏప్రిల్ 22న జరిగిన విచారణలో భాగంగా హమ్‌దార్ద్ ఉత్పత్తులపై భవిష్యత్తులో ఎలాంటి ప్రకటనలు జారీ చేయొద్దని, వీడియోలు షేర్ చేయొద్దని కోర్టు ఆదేశాలు ఇచ్చింది. అలాగే ఆ తరహా వ్యాఖ్యలు షాక్ గురిచేశాయని తీవ్రంగా స్పందించింది. అవి ఏమాత్రం సమర్థనీయం కాదని తేల్చిచెప్పింది.గతంలో తప్పుదోవ పట్టించే ప్రకటనల వ్యవహారంలో పతంజలి ఆయుర్వేద్ సంస్థ వ్యవస్థాపకులు రాందేవ్ బాబా , ఎండీ ఆచార్య బాలకృష్ణ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పిన సంగతి తెలిసిందే.



# వేవ్స్ సమ్మిట్‌లో ఒక్కటైన తారలు

నాలుగు రోజులపాటు ప్రతిష్మాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ -వేవ్స్ ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు అయ్యారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించారు. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటులు అమితాబ్ బచ్చన్,రణ్‌బీర్ కపూర్,దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టుకుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.



# ఆచితూచి అడుగులేస్తున్న విశ్వక్‌సేన్

టాలీవుడ్ యంగ్ హీరోలలో మాస్ క దాస్ విశ్వక్ సేన్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. లైలా డిజాస్టర్ తో కాస్త డిస్పాయింట్ అయిన విశ్వక్ సేన్ ఇప్పుడు చేయబోయే సినిమాల పట్ల ఆచి తూచి అడుగులు వేస్తున్నాడు. ఈ సారి ఎలాగైనా సూపర్ హిట్ కొట్టాలని కసితో ఉన్నాడు విశ్వక్ సేన్. బూతు, వల్గారిటీ లేకుండా ఫ్యామిలీ ఆడియెన్స్ ను దృష్టిలో పెట్టు-కుని సినిమాలు చేస్తున్నాడు విశ్వక్. అందులో భాగంగా జాతి రత్నాలు దర్శకుడు కెవి అనుదీప్ తో ఫంకీ అనే చేస్తున్నాడు. సితార ఎం-టెటన్మెట్స్ బ్యానర్ పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ సినిమాతో పాటు మరి కొన్ని కథలు వింటున్న విశ్వక్ సేన్ మరో సినిమాను కూడా లాక్ చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమాకు కల్ట్ అనే -టైటిల్ కూడా రిజిస్టర్ చేసినట్టు సమాచారం. దర్శకుడు తదితర వివరాలు ఏవి తెలియలేదు కానీ ఈ సినిమాను మాజీ మంత్రి శ్రీనివాస యాదవ్ తనయిడు నిర్మిస్తున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబందించి ప్రీ ప్రొడక్షన్ వర్క్ పనులు చక చక జరుగుతున్నాయట. మిగిలిన వివరాలను త్వరలో అధికారకంగా ప్రకటించనున్నారు.

# ఇలాంటి రోజు వస్తుందని ముందే భయపడ్డా : తాప్సీ వ్యాఖ్యలు



సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ మిషా అగర్వాల్ ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్‌లో తనని అనుసరించే వారి సంఖ్య తగ్గిందనే కారణంతోనే ఆమె ఆత్మహత్య చేసుకుందని మిషా కుటుంబసభ్యులు వెల్లడించారు. దీంతో మిషా మృతి వార్త అంతటా తీవ్ర చర్చకు దారితీసింది. దీనిని ఉద్దేశించి బాలీవుడ్ నటి తాప్సీ పన్ను స్పందించారు. ఇలాంటి ఒక రోజు వస్తుందని తాను ముందే భయపడ్డానని అన్నారు."ప్రస్తుతం సోషల్‌మీడియాపై ప్రతిఒక్కరికి ఉన్న వ్యామోహం చూసి ఇలాంటి రోజు వస్తుందని నేను ఎప్పుడో భయపడ్డా. జీవితాన్ని మనం ప్రేమించడం కంటే ఫాలోవర్స్ సంఖ్యకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తామని.. చుట్టూ ఉన్నవారు చూపించే నిజమైన ప్రేమ కంటే ఆన్‌లైన్ ప్రేమకే మొగ్గు చూపుతామని భయపడ్డా. అదేవిధంగా మనం కష్టపడి ఎన్నో ఏళ్లపాటు చదువుకున్న డిగ్రీలను లైకులు, కామెంట్స్ అధిగమిస్తాయని ఊహించా. ఈరోజు ఇలాంటి ఘటనను చూడటం నిజంగా బాధాకరం. నా హృదయం ముక్కలైంది" అని తాప్సీ పోస్ట్ పెట్టారు.మిషా అగర్వాల్ (24) ఏప్రిల్ 24న మృతి చెందింది. ఆమె మరణ వార్తను ఇన్‌స్టా వేదికగా కుటుంబసభ్యులు వెల్లడించారు. 'లా' చదువుకున్న ఆమె కెరీర్‌లో స్థిరపడాలని ఎన్నో కలలు కందని చెప్పారు. "లాయర్ కావాలనుకున్న మిషా.. ఒక దశలో ఇన్‌స్టాగ్రామ్‌పై ఆసక్తి పెంచుకుంది. రీల్స్, పోస్టులతో ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. ఫాలోవర్స్ సంఖ్యను ఒక మిలియన్‌కు చేర్చుకోవాలని కలల కంది. ఇటీవల కాలంలో తన ఫాలోవర్స్ క్రమంగా తగ్గుతూ వచ్చారు. ఆ విషయాన్ని తాను జీర్ణించుకోలేకపోయింది. కెరీర్ పరంగా దృష్టిసారించలేకపోయింది. ఆ భయంతోనే ఆత్మహత్య చేసుకుంది" అని కుటుంబసభ్యులు ప్రకటన విడుదల చేశారు.

## సినిమాల కోసం ఆస్తులు అమ్ముకున్నాం
## మూవీ డిజిస్టర్‌పై రకుల్ భర్త జాకీ భగ్నాని ఆవేదన

టాలీవుడ్‌లో ఒకప్పుడు టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో అవకాశాలు తగ్గాక బాలీవుడ్ చెక్కేసింది. అక్కడ ఆడపాదడపా సినిమాలు చేస్తూ తన స్నేహితుడు జాకీ భగ్నానిని వివాహం చేసుకుంది. పెళ్లయ్యాక కూడా వీరి రాత మారడం లేదు. రకుల్ నటిగా మంచి అవకాశాలు అందిపుచ్చుకోలేకపోతుంది. అలానే రకుల్ ప్రీత్ సింగ్ భర్త అయిన జాకీ నిర్మాతగా రాణించలేకపోతున్నారు. ఆయన బాలీవుడ్ అగ్ర నటులు అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రలలో 'బడే మియా ఛోటే మియా' అనే భారీ బడ్జెట్ చిత్రం నిర్మించారు. గత ఏడాది వేసవిలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. అయితే ఈ మూవీ వైఫల్యంపై తాజాగా జాకీ స్పందించారు. ఈ చిత్రం వలన తాము ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, సినిమా కోసం ఆస్తులు సైతం తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని జాకీ స్పష్టం చేశారు. ఇది నాకు జీవితంలో ముఖ్యమైన గుణపాఠం నేర్పింది. ఒక ప్రాజెక్ట్‌ని భారీ స్థాయిలో నిర్మిస్తే సరిపోదని, మూవీ రిలీజ్ అయ్యాక అర్థమైంది. మా కథతో ప్రేక్షకులు ఎందుకు కనెక్ట్ కాలేకపోయారనే దానిపై ఒక్కసారి విశ్లేషించుకోవాలి. ప్రేక్షకుల నిర్ణయం సరైనదే కావచ్చు, వారిని తప్పు పట్టకుండా దీనిని ఒక పాఠంగా స్వీకరించి భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు- జరగకుండా జాగ్రత్త పడాలి అని జాకీ అన్నారు. ఇక ఈ మూవీ కలెక్షన్స్ గురించి మాట్లాడిన ఆయన మేము పెట్టిన పెట్టు-బడిలో 50 శాతం తక్కువే వసూళ్లు వచ్చాయి. ఈ విషయాలు చెప్పడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు కాని, లాభాలు ఆర్జించాలనే ఉద్దేశంతో చిత్రం తీసాం.కాని అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోయాం అని జాకీ భగ్నానీ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఎంటర్-టైనర్‌గా 'బడే మియా ఛోటే మియా' తెరకెక్కగా, ఇందులో పృథ్వీరాజ్ సుకుమారన్, మానుషి చిల్లర్, అలయ ఎఫ్, సోనాక్షి సిన్హా వంటి తారలు కీలక పాత్రలు పోషించారు.

# శ్రీవిష్ణు సింగిల్ మూవీ డైలాగ్‌ల వివాదం

## మంచువిష్ణుకు క్షమాపణలు చెప్పిన శ్రీవిష్ణు



టాలీవుడ్ యంగ్ హీరో శ్రీవిష్ణు హ్యాట్రిక్ హిట్స్ తో దూసుకెళ్తున్నాడు. సినిమా సిన్మాలు తన మార్కెట్ పరిధి పెంచుతుంటూ తనకంటూ మినిమం గ్యారెంటీ మార్కెట్ ఉండేలా చేసుకున్నాడు. ఈ యంగ్ హీరో నటించిన లేటెస్ట్ సినిమా సింగిల్. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అల్లు అరవింద సమర్పణలో డైరెక్టర్ కార్తిక్ రాజు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో హాట్ బ్యూటీ కేతికా శర్మ, లవ్ టుడే భామ ఇవానా హీరోయిన్లుగా నటిస్తున్నారు. వేసవి కానుకగా మే 9న ఈ చిత్రాన్ని విడుదల కానుంది. అందులో భాగంగా ఇటీవల ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు. అయితే ట్రైలర్ లో మంచు విష్ణు నటించిన కన్నప్ప సినిమాలోని శివయ్యా డైలాగ్ ను అలాగే మంచు కురిసి పోవడం వంటి కొన్ని డైలాగ్స్ ఇప్పుడు పలు వివాదాలకు కారణం అయ్యాయి. శ్రీ విష్ణు చెప్పిన ఈ డైలాగ్స్ కు కన్నప్ప టీమ్ నొచ్చుకోవడంతో వారికీ క్షమాపణలు చెప్తూ శ్రీ విష్ణు మాట్లాడుతూ మా సింగిల్' మూవీ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి చాలా మంచి రెస్పాన్స్ వచింది. అయితే ట్రైలర్‌లోని కొన్ని డైలాగ్స్ కు 'కన్నప్ప' టీమ్ హర్ట్ అయిందని తెలిసింది. తెలిసిన వెంటనే ఈ వీడియో చేస్తున్నాం. ఆ డైలాగ్స్ ఉద్దేశపూర్వంగా చేసినవి కాదు, అది తప్పుగా కన్వే అయింది. వెంటనే మేము ఆ సన్నివేశాలను సినిమాలో నుండి తొలగించాం.చిరు, బాలయ్య, వెంకటేష్, అల్లు అరవింద్ గారి రిఫరెన్స్ లను పాజిటివ్ గా తీసుకున్నాం. ఎవరికైనా ఇబ్బంది కలిగించి ఉంటే సారీ. ఇకపై ఇలాంటివి జరగకుండా చూసుకుంటాం. మేమంతా ఓ కుటుంబంలా ఉంటాం. ఒకరిని ఒకరం బాధపెట్టుకోవాలనే ఉద్దేశం నాకు లేదని వీడియో రిలీజ్ చేసాడు శ్రీ విష్ణు.

# హిట్-3లో నాని నట విశ్వరూపం

## చీకటి కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం

తెలుగు ప్రేక్షకులకు ఫ్రాంఛైజీ రుచిని 'హిట్' సినిమాలు బలంగా చూపించాయి. నాని కీలక పాత్రలో 'హిట్: ది థర్డ్ కేస్'తో మూడో చిత్రం విడుదలయ్యింది. ప్రచార చిత్రాలు, ఫ్రాంఛైజీపై ఉన్న నమ్మకం ఈ సినిమాపై మరిన్ని అంచనాల్ని పెంచాయి. దర్శకుడు శైలేష్ కొలను మూడో సినిమాతో ఎలాంటి ప్రభావం చూపించాడు. క్రూరత్వం నింపుకొన్న అర్జున్ సర్కార్ అనే పోలీస్ పాత్రలో నాని నటన ఎలా ఉందన్నదే సినిమా కథ. అర్జున్ సర్కార్ (నాని) ఐపీఎస్ అధికారి. జమ్మూకశ్మీర్‌లోని హోమిసైడ్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ (హిట్)లో విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో క్రూరమైన ఓ హత్య కేసు వెలుగులోకి వస్తుంది. అది ఎవరు చేశారో పరిశోధిస్తుండగా అచ్చం అదే తరహాలో దేశవ్యాప్తంగా 13 హత్యలు జరిగిన సంగతి వెలుగులోకి వస్తుంది. దీని వెనుక ఓ పెద్ద నెట్‌వర్క్ ఉందని అర్జున్ తెలుసుకుంటాడు. దాన్ని ఛేదించేందుకు బిహార్, గుజరాత్ తదితర ప్రాంతాలకు వెళ్తాడు. ఆ కేస్ కొలిక్కి వచ్చేలోపు అర్జున్ విశాఖకి బదిలీ అవుతాడు. అక్కడికి వచ్చాక కూడా ఈ కేస్‌ని ఛేదించేందుకు ఏం చేశాడు? వరుసగా జరుగుతున్న ఈ హత్యల వెనుక దాగిన చీకటి కోణాలేమిటి?వాటిని చేయిస్తున్నది ఎవరు? ఆయనకీ మృదుల (శ్రీనిధి)కీ మధ్య ఉన్న సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై ఆవిష్కరించారు. ఫ్రాంఛైజీ వచ్చిన తొలి రెండు 'హిట్' సినిమాల్లో పరిశోధనాత్మక కోణమే ఎక్కువ. మూడో కేసుగా రాసుకున్న ఈ కథలో నేర పరిశోధనతో పాటు-, ఓ చీకటి ప్రపంచాన్నీ ఆవిష్కరించాడు దర్శకుడు. భయపెట్టే ఆ ప్రపంచంలోకి హీరో వెళ్లడం, తను అనుకున్న లక్ష్యాన్ని ఛేదించడం ఇందులో కీలకం. అయితే, ఆ చీకటి ప్రపంచాన్ని చూపించిన విధానంలోనే సమస్యలున్నాయి. నాని సినిమాలో అలాంటి ప్రపంచాన్ని చూడటం కాస్త ఇబ్బందిగా అనిపిస్తుంది. సమాజంలో హింసాత్మక ఆలోచనల్ని మరింతగా ప్రేరేపించినట్టుగా ఉండే ఈ చీకటి కోణం, రక్తం ఏరులై పారే సన్నివేశాలు సున్నిత మనస్తత్వమున్న ప్రేక్షకులకు మింగుడు పడవు. నిజంగా మన చుట్టూ ఉన్న మనుషులకి ఇలాంటి ఆలోచనలు వస్తే ఏమిటనే భయాన్ని పెంచుతుందీ చిత్రం. పలు హాలీవుడ్ చిత్రాల్ని గుర్తు చేసే ఈ కథ, నేపథ్యం... ఓ మంచి క్రైమ్ థ్రిల్లర్ అనుభూతినైతే పంచుతుంది. కథ, కథనాలు చాలావరకూ ఊహకు తగ్గట్టుగా సాగినా నాని నటన, ఆయన పోషించిన అర్జున్ సర్కార్ పాత్ర సినిమాని నిలబెడతాయి. సీటీకే ప్రపంచం ఒకటి ఉందని హీరో కనిపెట్టే సన్నివేశాలు సినిమాకి కీలకం. పద్మవ్యూహంలాంటి ఆ ప్రపంచంలోకి హీరో అడుగు పెట్టడం, అక్కడ చేసే పోరాటం ద్వితీయార్ధంలో కీలకం. ఓ గేమ్ తరహాలో సాగే యాక్షన్ ఘట్టాలు సినిమాకి హైలైట్. నాని తనలోని పతాక స్థాయి నటనను ఆవిష్కరించాడు.




చాలాసార్లు నాని వన్ మ్యాన్ షో చేశాడు. అర్జున్ సర్కార్ పాత్రలో ఆయన ఒదిగిన తీరు, గాఢతతో కూడిన ఆయన నటన, పోరాట ఘట్టాలు ఈ సినిమాకి హైలైట్. కథానాయిక శ్రీనిధి శెట్టి పాత్రలోనూ బలం ఉంది. ప్రతినాయకుడిగా ప్రతీక్ బబ్బర్ నటన మెప్పించినా, విలనిజం హీరోకి సవాల్ విసిరేలా ఉండదు. సముద్రఖని, కోమలి ప్రసాద్ అలవాటైన పాత్రల్లోనే కనిపిస్తారు. పతాక సన్నివేశాల్లో పలువురు నటుల మెరుపులు సినిమాకి ప్రధాన ఆకర్షణ.